# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం 30 ఆగస్టు 2024 పేజీలు 8


227 ప్రభుత్వ భూమిలో నోటీసులిచ్చి చర్యల్లేని అక్రమ షెడ్డు..



- ప్రభుత్వ భూమి కబ్జాలో నోరు మెదపని అధికార యంత్రాంగం..
- రూ.2 వేలకోట్లు విలువచేసే సర్కారు భూమిపట్ల రెవెన్యూ యంత్రాంగం అలసత్వం..
- ప్రభుత్వ స్థలంగా చూపించ కుండా.. తెలివిగా ఇంటి నెంబర్‌తో రోడ్డు సాంక్షన్‌కి కలెక్టర్ ఆమోదం ..
- నోటీసులు ఇచ్చిన అక్రమ షెడ్డుకు దుండిగల్ రెవెన్యూ అధికారుల సహకారంతో చర్యలు నిల్..
- స్థానిక రెవెన్యూ అధికారులు కబ్జాదారులతో కలిసి పోతున్నారా..? చర్యలు లేవంటే సక్రమమా..?
- కమ్మ సంఘం భవన్ పక్కనే గతంలో ఐదుసార్లు కూల్చివేసిన ఫెన్సింగ్‌కి ఈసారి చర్యలు శూన్యం..


# నోటీసులు ఇచ్చిన షెడ్డుపై..! ప్రభుత్వ భూమిలో రోడ్డుపై..! చర్యలేవి..?

## బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో అధికారుల ఉదాసీనత..

మాధవ్ పత్తి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 29:

శంకులో పోస్తే తీర్థం.. అధికారులు చెప్పిందే వేదం.. పత్రికలు ప్రశ్నిస్తే విలేఖరులపై కేసులు.. కేసులు పెడితే అక్రమం సక్రమం అయిపోతుందా..? కలెక్టర్ సహా ఉన్నతాధికారులకు చెప్పినా నేటికీ చర్యలు శూన్యం.. ప్రజల ఆస్తులు పరిరక్షించే బాధ్యత గల అధికారుల విధుల్లో రోజు రోజుకు పారదర్శకత లోపిస్తుంది.. జవాబుదారీ తనం కనుమరుగవుతుంది.. ఉన్నతాధికారులకు సమాచారం చేరవేసినా చర్యలు లేవంటే,పరిస్థితి చేజారి పోతుందని స్పష్టమవుతుంది. అధికారులుగా తాము ఏం చెప్పితే అదే ఫైనల్ అన్న తీరుగా వ్యవహరిస్తున్నారు.. ఈ నిర్లక్ష్యం వల్లనే రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయంతో బ్రహ్మాస్త్రం "ఆపరేషన్ హైడ్రా"ను ఏర్పాటు చేసింది.. రికార్డులు తమవద్దనే ఉంటాయి, తాము ఏం చెబితే అదే వింటారు అనుకుంటే మాత్రం పొరపాటే.. బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమి అంటూనే అక్రమార్కులకు నోటీసులు జారీచేసిన తహశీల్దార్ చర్యలు తీసుకోకపోవడంపై సమాధానం లేదు.. మరోవైపు 227 ప్రభుత్వ భూమిగా చూపించకుండా, కేవలం ఇంటి నెంబర్‌తో, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో 60 లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణానికి చేపడుతున్న పనులకు అధికారులు సానుకూలంగా ఉన్నట్టు, జరుగుతున్న నిరంతర పనుల ప్రక్రియతో స్పష్టమవుతుంది..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 8 khu show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq. yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

అక్రమ షెడ్డుకు మూడున్నర నెలల క్రితం తహశీల్దార్ ఇచ్చిన నోటీసు..

227 ప్రభుత్వ భూమిలో బుధవారం సీసీరోడ్డు పనులకు కంకర..

-2లో



కంకర చదును చేసింది చతురస్రంలో.. పక్కనే కంకర కుప్పలు..

# ఆకృతి కన్‌స్ట్రక్షన్.. అనుమతులు రద్దు చేయండి..!

## హెచ్‌ఎండిఏ ప్లానింగ్ డైరెక్టర్‌కి.. బీజేపీ నేత ఆకుల సతీష్ ఫిర్యాదు..



- స్పందించిన హెచ్‌ఎండిఏ పి.డి విద్యాధర్.. ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ నిలిపివేయాలని ఆదేశాలు..
- వెంచర్ మీదుగా వెళ్ళే చెరువు తూము నాలాను  దారి మళ్ళించారని ఫిర్యాదు..
- బాచుపల్లి పెద్ద చెరువు లేక్ఐడి:2821 కట్టను సర్వే నెం::454 ఆక్రమించి రోడ్డు నిర్మాణం..
- హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్ నిబంధనలకు విరుద్ధంగా అకృతి కన్‌స్ట్రక్షన్ ఉందని ఆరోపణ..
- బిల్డింగ్ నుంచి అప్రోచ్ రోడ్డు లేకపోయినా..! హెచ్‌ఎండిఏ అనుమతులు ఎలా ఇచ్చారు..?
- హెచ్‌ఎండిఏ "జెపిఓ" సైట్ విజిట్ నివేదికలో అప్రోచ్ రోడ్డు ఉన్నట్టు తప్పుడు రిపోర్ట్..
- ప్రభుత్వ భూమి 454 ఆక్రమణపై రెండు సార్లు కలెక్టర్‌కి, హెచ్‌ఎండిఏకు బీజేపీ ఫిర్యాదు..
- హెచ్‌ఎండీఏ ఎమ్మార్వోకి 2 సార్లు రిపోర్ట్ ఇవ్వమని ఆదేశించినా సంవత్సరం నుండి కాలయాపన..

-3 లో

# మత సామరస్యానికి ప్రశాంతతకు ప్రతీక.. హైదరాబాద్ నగరం..

## గణేష్ ఉత్సవ కమిటీలు, అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష..

- హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా.. గణేష్ ఉత్సవాలు ఉండాలని సీఎం ఆదేశాలు..
- అనుమతులు తీసుకున్న మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా..
- అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో ముందుకు సాగాలి..
- గణేష్ ఉత్సవ సమితి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..
- సుప్రీంకోర్టు నిబంధనలను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశం..

-4 లో



# నోటీసులు ఇచ్చిన షెడ్డుపై..! ప్రభుత్వ భూమిలో రోడ్డుపై..! చర్యలేవి..?





2023 అక్టోబర్ 7న శంకుస్థాపన.. పక్కనే తాజాగా సీసీరోడ్డు పనుల ప్రక్రియ..



కమ్మ సంఘం భవన్ పక్కన అక్రమ ఫెన్సింగ్.. పలుమార్లు కూల్చినా ఈసారి చర్యల్లేవు..

## నోటీసులిచ్చిన షెడ్డు..! ప్రభుత్వ భూమిలో రోడ్డు..! చర్యలేవి..?

రెవెన్యూ యంత్రాంగం హాస్యాస్పద విధులు.. బడా బాబులకు దాసోహం అన్నట్టు వ్యవహరిస్తున్నారు.. అనడానికి దుండిగల్ చిన్నదామెర చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌లో 08–24 ఎకరాల కబ్జాలో “ఎంఎల్ఆర్ఐటిఎం, ఐఏఆర్ఈ” అక్రమ నిర్మాణాలు ఉదాహరణగా చెప్పవచ్చు.. బహుదూర్‌పల్లి ప్రభుత్వ భూమిలోనూ అదే తంతు..! సర్వే నెం.227 ప్రభుత్వ భూమిగా నిర్ధారిస్తూ, 400 గజాల్లో నిర్మించిన అక్రమ షెడ్డుకు నోటీసులు ఇచ్చిన దుండిగల్ తహాశీల్దార్ నేటికీ చర్యలు తీసుకోకుండా మూడు నెల్లుగా కాలయాపన చేయడంపై సంబంధిత ఉన్నతాధికారులు సమాధానం ఇస్తారా..? అదే అక్రమ షెడ్డు పక్కనుండి వెళ్ళే 227 ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణ పనులపై సమాధానం..? పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సర్వే నెం.227 చూపించకుండా, రూ.60 వ్యయంతో సీసీరోడ్డు నిర్మించడానికి, జిల్లా కలెక్టర్ అమోదం పొందారని తహశీల్దార్ అవగాహనా రాహిత్యంతో పేర్కొనడం బాధాకరం.. ఓవైపు హైకోర్టు కేసులో ఉంది, మరోవైపు ప్రభుత్వ భూమి అంటూ తహశీల్దార్ నోటీసులో పేర్కొన్న విషయం తెలిసిందే.. సీసీరోడ్డు నిర్మాణం సర్కారు భూమిలో ఉన్నట్టు స్థానిక తహశీల్దార్ కలెక్టర్‌కి నివేదించారా..? అంటె అధికూడా లేదు.. నోటీసులు ఇచ్చిన అక్రమ షెడ్డుపై చర్యలు తీసుకున్నారా..? అంటే అదీ లేదు..!

**- మొదటి పేజి తరువాయి**

ప్రభుత్వ స్థలం అంటూ నోటీసులు ఇస్తున్నారు..హౌెరువులు, కుంటలు, కట్టుకాలువలు కబ్జాకు గురైనట్లుహౌ ఉమ్మడి సర్వేలతో గుర్తిస్తున్న అధికారులు.. చర్యలకు మాత్రం దూరం ఉంటున్నారు..

ఇదిలా వుండగా సుమారు రూ.2 వేలకోట్లు విలువైన సర్కారు భూమిపట్ల రెవెన్యూ ఘనకార్యం ఎలా ఉందో ఇవ్వాలిటి “పెన్ పవర్” దినపత్రికలో మరోసారి చూడండి.. మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి 227 సర్వే నెంబర్‌లో మొత్తం 353.35 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నదే.. మరోవైపు రిజిస్ట్రేషన్ శాఖలో నిషేధిత జాబితాలోనూ ప్రభుత్వ స్థలంగానే ఉంది..గత ఇరవై ఏళ్ళుగా హైకోర్టు కేసులో ఉంది.. 2009 సెప్టెంబర్ 9న అప్పటి రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ జగన్మోహన్ ఐఏఎస్ నివేదికలోనూ 227 మొత్తం ప్రభుత్వ భూమిగా ప్రొసీడింగ్ జారీచేసి నిర్ధారించారు.. అయినప్పటికీహౌ రెవెన్యూ యంత్రాంగం 2022 నుండి నూతన అధ్యాయానికి తెరలేపారు.. ధరణీ రిజిస్ట్రేషన్‌లు, పట్టా పాసు బుక్కులు జారీచేస్తూ, నాలా కన్వర్శన్‌లు కూడాహౌచేశారు.. హైకోర్టు ఆదేశాలతో మేడ్చల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో యథేచ్ఛగా రిజిస్ట్రేషన్‌ల తతంగంపై “పెన్ పవర్” దినపత్రికలో వరుస కథనాలు వచ్చినప్పటికీ..! అధికారుల కమిట్‌మెంట్ పూర్తయ్యాకే జూన్ చివరిలో (2024 జూన్ 28న) రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ నిలిపివేయాలని, దుండిగల్ తహాశీల్దార్ జిల్లా రిజిస్ట్రార్‌కి లేఖ రాశారు..

**ప్రతి కబ్జాలోను అధికారుల సహకారమే కనిపిస్తుంది.. కబ్జాలను నిర్ధారించి నోటీసులు జారీచేసిన అధికారులు, ఆతర్వాత చర్యలు తీసుకోక పోవడం, పలు అనుమానాలకు తావిస్తోంది.. దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 332 “మీది ముల్లవాణి కుంట” లేక్‌ఐడి నెం.2800/%జు%/07 చెరువు కబ్జాపై గతంలో కూల్చివేసిన అధికారులు, ఆతర్వాత మళ్ళీ కబ్జా చేశారని వార్తలు వచ్చినప్పటికీ నేటికీ చర్యల్లేవు.. కుడికుంట లేక్‌ఐడి నెం.2834 హైకోర్టు పెండింగ్‌లో ఉంది.. బహుదూర్‌పల్లి ప్రైమార్క్ టవర్‌ల కింద బొబ్బాఖాన్ లేక్‌ఐడి నెం.2859 చెరువు నాలా 17 గుంటలు కబ్జా ఉన్నట్టు, సర్వేలో తేల్చిందే.. 227 ప్రభుత్వ భూమిలో అక్రమ షెడ్డుకు 2024 మే 07న చర్యలకు నోటీసులు జారీచేది, ఇప్పటికీ చర్యలు తీసుకోలేదు.. ఈ చర్యల జాప్యానికి సమాధానం ఎవరు చెపుతారు..? కొందరు అధికారులు, ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్న తీరు హాస్యాస్పదంగా ఉన్నాయి.. ప్రభుత్వ ఉద్యోగం అంటే అదేదో వాల్ల తాతల ఆస్తుల లెక్క భావిస్తున్నారు కాబోలు..! ప్రజలకు సేవకులు అన్న విషయం గుర్తుంచుకోవాలి.. ఇష్టానుసారంగా విధులు నిర్వర్తించి ప్రభుత్వ ఆస్తులు, అక్రమార్కులకు కట్టబెట్టేందుకు చూస్తే.. ఏదో ఒకరోజు సమాధానం చెప్పాల్సి వస్తుంది..**

## పలుమార్లు కూల్చివేసిన అక్రమ ఫెన్సింగ్‌కి సైతం రెవెన్యూ అండ..















ఫెన్సింగ్‌తో కబ్జాలకు రెవెన్యూ సహకారం..

దుండిగల్ రెవెన్యూ అధికారుల తీరు విచిత్రంగా ఉంది.. 227 ప్రభుత్వ భూమి అంటూ హెచ్చరిక బోర్డును, ప్రస్తుత తహాశీల్దార్ పెట్టిందే.. పైన పేర్కొన ఆక్రమణలతో పాటు.. కమ్మ సంఘం భవన్ పక్కనే పలుమార్లు కూల్చివేసిన ఫెన్సింగ్ నిర్మాణాన్ని మళ్ళీ మళ్ళీ పునర్నిర్మాణం చేపట్టినా ప్రస్తుతం ఉన్న తహాశీల్దార్ చర్యలు తీసుకోకుండా కబ్జాకు వదిలేయడంలో ఆంతర్యం.. పైగా చెట్లు నాటండి అప్పుడు ఫెన్సింగ్ రక్షణకింద చూపెట్టవచ్చని అక్రమార్కులకు ఒక ఉచిత సలహాను ఇవ్వడం దేనికి సంకేతం.. అలా అయితే 353.35 ఎకరాలకు అదే ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తారా..? అక్రమార్కులకు సహకరించే ధోరణితో వ్యవహరిస్తున్న రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వ భూముల పరిరక్షణకి పనికి వవస్తారా..? ఇలాంటి అధికారులను నమ్మి సర్కారు భూముల పరిరక్షణ బాధ్యత ఎంతవరకు సమంజసం..? ఇప్పటికైనా నోటీసులిచ్చిన అక్రమ షెడ్డుపై, ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణ అనుమతులు రద్దు చేసి భవిష్యత్తు కబ్జాలను అరికట్టడానికి రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..









# ఆకృతి కన్‌స్ట్రక్షన్.. అనుమతులు రద్దు చేయండి

## హెచ్ఎండిఏ ప్లానింగ్ డైరెక్టర్‌కి.. బీజేపీ నేత ఆకుల సతీష్ ఫిర్యాదు..

- స్పందించిన హెచ్ఎండిఏ పి.డి విద్యాధర్.. ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ నిలిపివేయాలని ఆదేశాలు..
- వెంచర్ మీదుగా వెళ్ళే చెరువు తూము నాలాను  దారి మళ్ళించారని ఫిర్యాదు..
- బాచుపల్లి పెద్ద చెరువు లేక్ఐడి:2821 కట్టను సర్వే నెం::454 ఆక్రమించి రోడ్డు నిర్మాణం..
- హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ నిబంధనలకు విరుద్ధంగా అక్కృతి కన్‌స్ట్రక్షన్ ఉందని ఆరోపణ..
- బిల్డింగ్ నుంచి అప్రోచ్ రోడ్డు లేకపోయినా..! హెచ్ఎండిఏ అనుమతులు ఎలా ఇచ్చారు..?
- హెచ్ఎండిఏ "జెపిఓ" సైట్ విజిట్ నివేదికలో అప్రోచ్ రోడ్డు ఉన్నట్టు తప్పుడు రిపోర్ట్..
- ప్రభుత్వ భూమి 454 ఆక్రమణపై రెండు సార్లు కలెక్టర్‌కి, హెచ్ఎండిఏకు బీజేపీ ఫిర్యాదు..
- హెచ్ఎండీఏ ఎమ్మార్వోకి 2 సార్లు రిపోర్ట్ ఇవ్వమని ఆదేశించినా సంవత్సరం నుండి కాలయాపన..


బీజేపీ నేత ఆకుల సతీష్..


**ప్రభుత్వ భూమి ఆక్రమణతో, అప్రోచ్ రోడ్డు లేకుండానే, సైట్ విజిట్ అధికారి తప్పుడు నివేదికతో, ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కి అనుమతులు లభించాయని, వెంటనే అనుమతులు రద్దు చేయాలని బీజేపీ నిజాంపేట్ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ గురువారం హెచ్ఎండిఏ ప్లానింగ్ డైరెక్టర్‌కి ఫిర్యాదు చేశారు..**

**వివరాల్లోకి వెళ్ళితే..**

**ఆకృతి నిర్మాణ సంస్థ సర్వే నెంబర్ 453 బాచుపల్లి పెద్ద చెరువు కట్టను అనుకొని ఉన్న సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమిలో 300 గజాల స్థలం ఆక్రమణతో..! అప్రోచ్ రోడ్డు చూపించుకొని హెచ్ఎండి నుండి తప్పుడు అనుమతులు పొందారని..! బీజేపీ నేత ఆకుల సతీష్ పూర్తి ఆధారాలతో హెచ్ఎండిఏలో ఫిర్యాదు చేశారు.. గురువారం హెచ్ఎండిఏ ప్లానింగ్ డైరెక్టర్ విద్యాధర్‌ను కలిసిన ఆయన వివరించారు.. దీంతో ప్లానింగ్ డైరెక్టర్ స్పందించి, పూర్తి విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకుంటామని అప్పటివరకు సంబంధిత బిల్డింగ్‌కి "ఆక్యుపెన్సీ సర్టిఫికేట్" ఇవ్వ వద్దని, సంబంధిత అధికారులకు పి.డి విద్యాధర్ ఆదేశించారు..**

**చెరువులు, కుంటలు, గొలుసుకట్టు కాలువలు, ప్రభుత్వ భూములు అంతరించి పోవడానికి ప్రధాన కారణం.. హెచ్ఎండిఏ, జీహెచ్ఎంసి, మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల నిర్లక్ష్యమే.. నిబంధనలు, చట్టాలు అమలు చేసే అధికారం ఉన్నప్పటికీ సిఫార్సులతో తప్పుడు అనుమతులకు ప్రాధాన్యత ఇచ్చారు.. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఇప్పుడు అంతర్గతంగా మదనపడే అధికారులూ లేకపోలేదు.. నేతల సిఫార్సులకు తలొగ్గి నాలుగు రాళ్ళు వెనుకేసుకోవాలనే ఆలోచన "ఆపరేషన్ హైడ్రా" ఏర్పాటు కంటిలో నలుసులా తయారైంది.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అప్రమత్తం కాకపోతే..! శ్రీకృష్ణ జన్మస్థానం తప్పదని కొందరు విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.. అక్రమ వెంచర్‌లతో అమాయకులను బలిచేస్తున్నారు.. పేరుకే హెచ్ఎండిఏ అనుమతులు, కట్టడాలు మొత్తం నిబంధనలకు వ్యతిరేకంగానే నిర్మిస్తున్నారని, బీజేపీ నేత ఆకుల సతీష్ ఆరోపణలతో హెచ్ఎండిఏ ప్లానింగ్ డైరెక్టర్‌కి గురువారం ఫిర్యాదు ఒక ఉదాహరణగా చెప్పవచ్చు..**

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 29:












### ఆకృతి కన్‌స్ట్రక్షన్‌లో నాలా కబ్జాపై:ఆకుల సతీష్ క్లుప్తంగా..

ఈ సందర్భంగా ఆకులు సతీష్ మాట్లాడుతూ బాచుపల్లి విలేజ్ సర్వే నెంబర్ 453/1,2లో 1718 చదరపు మీటర్ల స్థలంలో "సెల్లార్ం గ్రౌండ్ం5" అంతస్తుల భారీ భవనిర్మాణం చేపడుతున్నారు.. బాచుపల్లి పెద్ద చెరువు లేక్ఐడి నెం: 2821 చెరువు కట్టను అనుకొని, ఉన్న సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమి 300 గజాలు అక్రమించుకొని రోడ్డు వేయడమే గాక..! కిర్రీ షీట్‌తో హద్దులను ఎఫ్‌టిఎల్ కోఆర్డినేట్స్‌ను S3-S4 పిల్లర్‌లతో పాటు..! వెంచర్ మీదుగా వెళ్ళే చెరువు తూము కాలువను ఆక్రమించుకుని.. దానికి బదులు నాలాను మరోచోట నుండి దారిమళ్ళించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ నిబంధనలకు విరుద్ధంగా అక్కృతి కన్‌స్ట్రక్షన్ సంస్థ వ్యవహరిస్తోందని సతీష్  ఆరోపించారు..సదరు బిల్డింగ్ నుండి మెయిన్ రోడ్డుకు అప్రోచ్ రోడ్డు లేకపోయినా..! హెచ్ఎండిఏ అధికారులు అనుమతులు ఇచ్చారని ఆరోపించారు..

### భవిష్యత్తులో కొనుగోలు దారులకు ఇబ్బందులు..

దర్జాగా సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నిర్మాణం తుది దశకు చేరుకుంది.. ఇతరులకు ప్లాట్లు విక్రయించక ముందే అనుమతులు రద్దుచేయాలని సతీష్ కోరారు.. లేకపోతే కొనుగోలు దారులు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అన్నారు..అప్రోచ్ రోడ్డు లేని ఆకృతి కన్‌స్ట్రక్షన్ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని..! అదేవిధంగా అనుమతులు పొందడానికి, అప్రోచ్ రోడ్డు కోసం అడ్డ దారుల్లో అధికారులను మేనేజ్ చేసి ఆక్రమించుకున్న ఆకృతి కన్‌స్ట్రక్షన్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీజేపీ నేత సతీష్ డిమాండ్ చేశారు.. ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కి రోడ్డు లేనప్పటికీ..! అనుమతులు లభించడానికి ప్రధాన కారణం, జాయింట్ సర్వే రిపోర్ట్ ఇచ్చిన జెపిఓ సుదీర్‌ని, ఇతర అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు..

### జెపిఓ తప్పుడు సైట్ విజిట్ నివేదిక..

హెచ్ఎండిఏ "జాయింట్ ప్లానింగ్ ఆఫీసర్" సైట్ విజిట్ రిపోర్టులో అప్రోచ్ రోడ్డు ఉన్నట్టు తప్పుడు నివేదిక ఇవ్వడం వల్లనే, ఆకృతి కన్‌స్ట్రక్షన్ సంస్థకు హెచ్ఎండీఏ అనుమతులు లభించాయని సతీష్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యాధర్‌తో ప్రస్తావించారు.. ప్రస్తుతం నిర్మాణం కూడా తుది దశకు వచ్చిందని.. అకృతి కన్‌స్ట్రక్షన్ సైట్‌కి, అప్రోచ్ రోడ్ లేదని, ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 454 సర్కారు స్థలంలో మాత్రమే రోడ్డు వేసుకోవలసి ఉంటుందని సతీష్ వివరించారు.. బీజేపీ పలుమార్లు కలెక్టర్, హెచ్ఎండీఏ అధికారులకి ఫిర్యాదు చేయగా..! హెచ్ఎండీఏ రెండుసార్లు సంబంధిత బాచుపల్లి తహశీల్దార్‌కి రిపోర్ట్ ఇవ్వమని ఆదేశించి నప్పటికీ..! గత సంవత్సర నుండి కాలయాపన చేశారు కానీ, సర్వే చేసి ఎలాంటి రిపోర్ట్ సమర్పించలేదని సతీష్ ఆరోపించారు.. హెచ్ఎండిఏ ఇరిగేషన్, రెవెన్యూ, అధికారుల సహకారంతోనే ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని అన్నారు..

# మత సామరస్యానికి ప్రశాంతతకు ప్రతీక..
# హైదరాబాద్ నగరం..




గణేష్ ఉత్సవ కమిటీలు, అధికారుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి..

## గణేష్ ఉత్సవ కమిటీలు, అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష..



- హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా.. గణేష్ ఉత్సవాలు ఉండాలని సీఎం ఆదేశాలు..
- అనుమతులు తీసుకున్న మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా..
- అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో ముందుకు సాగాలి..
- గణేష్ ఉత్సవ సమితి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..
- సుప్రీంకోర్టు నిబంధనలను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశం..



**స్టేట్ బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 29:** హైదరాబాద్ నగరం మొదటి నుంచి మత సామరస్యానికి, ప్రశాంతతకు పేరు పొందిందని, ఆ ఇమేజ్‌ను మరింత పెంచేలా గణేష్ ఉత్సవాల నిర్వహణ ఉండాలని, ఇందుకోసం ఉత్సవ కమిటీలు, మండప నిర్వాహకులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.. గణేష్ ఉత్సవాల నిర్వహణపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు..

మండపాల ఏర్పాటు, తొమ్మిది రోజుల ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనానికి సంబంధించి మండప నిర్వాహకులు, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఆఫ్‌లైన్‌లోనో అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రభుత్వం తరపున పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖతో పాటు ఇతర ముఖ్య శాఖల అధికారులు సైతం మండప నిర్వాహకుల సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. నిమజ్జన మహోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎటువంటి లోటుపాట్లకు తావు ఇవ్వొద్దని సీఎం హెచ్చరించారు..

### లోక్‌సభ, శాసనసభ సభ్యుల అభిప్రాయాలను తీసుకోవాలి..

గణపతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి గ్రేటర్ పరిధిలోని నలుగురు లోక్‌సభ సభ్యులు, ఆయా ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకోవాలని ముఖ్యమంత్రి పోలీసులకు సూచించారు. సెప్టెంబరు 16న మిలాద్ ఉన్ నబి, 17న తెలంగాణలో వివిధ రాజకీయ పార్టీలు పలు కార్యక్రమాలు చేపడతాయని, అందువలన అన్ని కార్యక్రమాలకు సక్రమమైన ప్రణాళికతో ముందుకు సాగాలని, ఎక్కడా ఎటువంటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని పోలీసులను ముఖ్యమంత్రి ఆదేశించారు..

### గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్.. దరఖాస్తు తప్పనిసరి..

గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ముందుగా మండప నిర్వాహకులు ఉచిత విద్యుత్ సరఫరాకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా విద్యుత్ వినియోగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, జవాబుదారీతనం కోసమే అనుమతి చేసుకోవాలని కోరుతున్నామని తెలిపారు. మండపాల్లో డీజే సౌండ్లు వంటి అంశాల్లో సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ముందుకు వెళతామని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, షబ్బీర్ అలీ, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరూ చదవడం అలవాటు చేసుకోవాలి

## చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ ఆగస్టు 29**
ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకొని, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి కోరారు. భాజపా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి శైలజ పుట్టినరోజు సందర్భంగా నాగారం మున్సిపాలిటీలోని గ్రంథాలయానికి గురువారం
పుస్తకాలు విరాళంగా అందించారు. మున్సిపల్ ఛైర్మన్ చంద్రారెడ్డి చేతుల మీదుగా ఈ పుస్తకాలను గ్రంథాలయానికి అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంటూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులతో పాటు పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరమన్నారు. నాగారం మున్సిపల్ ప్రజలకి అందుబాటులో గ్రంథాలయం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. ప్రతిరోజు వార్త దినపత్రికలో తో పాటు వివిధ రకాల విజ్ఞానాన్ని పెంపొందించే ఎన్నో అద్భుతమైన పుస్తకాలు ఇందులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మరో సంచలనానికి తెరలేపిన హైడ్రా.. అధికారులపై కేసుల నమోదుకు రంగం సిద్ధం



**హైదరాబాద్ పెన్ పవర్:**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా.. గవర్నమెంట్ నుండి ఫ్రీ హ్యాండ్ ఉండటంతో జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తుంది. తన, మన అనే భేదం లేకుండా అక్రమణ అని తేలితే చాలు యాక్షన్‌లోకి దిగి పని పూర్తి చేస్తోంది. గంటల వ్యవధిలో పెద్ద పెద్ద భవంతులను నేలమట్టం చేస్తోంది. హైడ్రా దూకుడుతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎప్పుడు ఎక్కడి నుండి వచ్చి తమ అక్రమ కట్టడాలను నేల మట్టం చేస్తారోనని భయంతో గజ గజ వణికిపోతున్నారు అక్రమణదారులు. ఏర్పాటైన రోజుల వ్యవధిలోనే తన విధానమేంటో స్పష్టం చేసిన హైడ్రా.. సామాన్య ప్రజల నుండి బడా నేతలు, సెలబ్రెటీలకు చెందిన అక్రమ కట్టడాలను కూల్చి పడేసింది.
అయితే, కూల్చివేతల సమయంలో కొన్ని చోట్ల హైడ్రాకు ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. అధికారులు అనుమతి ఇస్తేనే తాము నిర్మించుకున్నామని.. ఇందులో తమ తప్పేముందని హైడ్రా అధికారులను నిలదీస్తున్నారు పలువురు నిర్మాణదారులు. ఈ క్రమంలో హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని హైడ్రా డిసైడ్ అయినట్లు సమాచారం. మొదటి స్టేజ్ లో భాగంగా ఎఫ్టీఎల్ పరిధిలో కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై యాక్షన్ తీసుకోవాలని ఫిక్స్ అయ్యిందట హైడ్రా. అనంతరం బఫర్ జోన్లలో నిర్మాణలకు అనుమతులిచ్చిన అధికారుల వివరాలు సేకరించి వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.
ఇందులో భాగంగా ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసుల నమోదుకు హైడ్రా సిఫార్స్ చేసినట్లు సమాచారం. చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, హెచ్ఎండీ అసిసెంట్ ప్లానింగ్ ఆఫీసర్, గండిపేట సూపరింటెండెంట్, నిజాంపేట మున్సిపల్
కమిషనర్, సర్వేయర్, నిజాంపేట ఎమ్మార్వోలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా సిఫార్స్ చేసినట్లు సమాచారం. ఇప్పటి వరకు అక్రమ కట్టడాలను కూల్చిన హైడ్రా.. ఇకపై ఇల్లీగల్ కన్ స్ట్రక్షన్స్‌కు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలకు సిద్ధం కావడంతో సంబంధిత శాఖ అధికారుల్లో దడ మొదలైంది.

# కోర్టు నుంచి పారిపోయిన నిందితుడు.. కోదాడలో ఘటన




**హైదరాబాద్ పెన్ పవర్:**పోలీసు చొక్కా ఒంటిపై ఉండాలని అందరూ కల కంటారు. మరి, ఆ ఉద్యోగంలో ఎదురయ్యే సవాళ్లు ఎలా ఉంటాయో తెలుసా..! పోలీస్ ఉద్యోగమంటే కత్తిమీద సాములాంటిది. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి. ఏ నిమిషంలో ఎటు వైపు నుంచి ప్రమాదం ముంచుకొస్తుందే ఎవరూ ఊహించలేం. కావున ఎప్పుడూ అలర్ట్‌గా ఉండాలి. కాదు.. కూడదు.. ఏముందిలే అన్నట్లు ఏమరపాటుగా వహిస్తే ఇదిగో ఇలాంటి సన్నివేశాలు చూడాల్సి వస్తుంది. దొంగతనం కేసులో అరెస్టైన ఓ నిందితుడు పోలీసుల చెర నుంచి పారిపోయాడు.. అది కూడా కోర్టు ఆవరణలో.. ఈ ఘటన కోదాడ కోర్టులో చోటుచేసుకుంది.
ఓ దొంగతనం కేసులో మామిడి గోపి అనే నిందితుడు జైలు కెళ్లాడు. కేసు విచారణలో భాగంగా సూర్యాపేట ఏఆర్ పోలీసులు అతన్ని ఖమ్మం జిల్లా జైలు నుంచి కోదాడ కోర్టుకు తీసుకొచ్చారు. తీసుకొచ్చే సమయంలో నిందితుడి చేతికి బేడీలు వేశారు. ఇంతలో ఏం జరిగిందో తెలియదు కాని, నిందితుడు తన చేతులకున్న బేడీలతో సహా పరారయ్యాడు. కోర్టు ఆవరణలోనే నిందితుడు పారిపోవడంతో ఈ ఘటన చర్చనీయాంశం అవుతోంది. నిందితుడికి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం... చైర్మన్ చంద్రారెడ్డి



**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ ఆగస్టు 29** నాగారం మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు ఆర్ఎల్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 5 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. అన్ని వార్డులకు నిధులు కేటాయిస్తూ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. పనులు సకాలంలో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బుదవరం లక్ష్మి వేణుగోపాల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి హరికృష్ణ 6 వ వర్ధంతి నివాళులర్పించిన టిడిపి శ్రేణులు






**మేడ్చల్ జిల్లా బీరో పెన్ పవర్ ఆగస్టు 29:**చైతన్య రథ సారథి మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ రాజ్యసభ సభ్యుడు స్వర్గీయ నందమూరి హరికృష్ణ 6 వ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ నియోజక వర్గం డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ జమ్మి గడ్డ ఎన్ టి ఆర్ కూడలి వద్ద స్వర్గీయ నందమూరి హరికృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ,ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా తెలంగాణా తెలుగు దేశం పార్టీ మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఉప్పల్ నియోజక వర్గ మాజీ ఇన్చార్జి కంది కంటి అశోక్ కుమార్ గౌడ్ విచ్చేసి నంద మూరి హరికృష్ణ కీ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు గడ్డ మీద రాములు యాదవ్, దూడల సాంబమూర్తి గౌడ్, దూడల నిర్మల సాంబమూర్తిగౌడ్, నీరు కొండ సతీష్ బాబు, శ్రీరాములు, సాంభశివరావు , బింగి భిక్షపతి గౌడ్, తిక్క ప్రకాష్, శివనంద్,పరంధామయ్య,రవి, గోబెరు రమేష్ , నందం గౌడ్, కృష్ణ సత్యం, సతీష్ కుమార్, నవీన్, నరసింహా తదితరులు పాల్గొన్నారు

## రుణమాఫీపై రేవంత్ ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

### ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్

### షరతులు, ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలన్న సీపీఎం నేత

### రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి కాలేదన్న జూలకంటి రంగారెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**రుణమాఫీపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలని, ప్రతి రైతుకూ తప్పనిసరిగా రుణమాఫీ చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో భాగంగా ఎలాంటి షరతులు, ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలన్నారు.

మొదట ప్రతి రైతుకూ రూ.2 లక్షల రుణమాఫీ అని చెప్పి... ఆ తర్వాత రైతు కుటుంబానికి మాత్రమేనని మాట మార్చిందని విమర్శించారు. అది కూడా అందరికీ మాఫీ చేయడం లేదన్నారు. ఇప్పటి వరకు రూ.22 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లకు పైగా జమ చేసినట్టుగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఎన్నికల సమయంలో ఏకకాలంలో రూ.2 లక్షలు మాఫీ చేస్తామని ప్రకటించారని పేర్కొన్నారు.రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి కాలేదన్నారు. రైతులు బ్యాంకులు, వ్యవసాయాధికారుల చుట్టు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రుణమాఫీ చేయాలన్నారు. గత ప్రభుత్వంలా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాలయాపన చేస్తే తగిన సమయంలో రైతులు ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## మణికొండ పరిధిలో కిలోమీటర్ మేర నాలా కబ్జా.. తొలగిస్తున్న అధికారులు

**హైదరాబాద్ పెన్ పవర్:**(హైడ్రా).. ఈ పేరు చెబితే కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమించి విలాస సౌధాలు నిర్మించిన అక్రమార్కులు ప్రశాంతంగా కునుకు తీయలేకపోతున్నారు. %ఖీూ%, బఫర్ జోన్ పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించాల్సిదిగా హైడ్రా అధికారులు ఎక్కడిక్కడ నోటీసులు ఇస్తున్నారు. రాజకీయ నేతలైనా.. బడా బడా వ్యాపారవేత్తలైనా.. ఆఖరికి ముఖ్యమంత్రి కుటుంబీకులైనా చర్యలు తీసుకుంటున్నారు.

**కిలోమీటర్ మేర నాలా కబ్జా**

రంగారెడ్డి జిల్లా, మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి కాలనీలో అక్రమార్కులు కిలోమీటర్ మేర నాలా కబ్జా చేశారు. నాలాను మట్టితో పూడ్చి భవనాలు నిర్మించేందుకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న మణికొండ టౌన్ ప్లానింగ్ అధికారులు ఆక్రమణకు గురైన నాలా ప్రాంతాన్ని పరిశీలించి జేసీబీల సాయంతో మట్టిని తొలగిస్తున్నారు. మణికొండ కమిషనర్ ప్రదీప్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ చర్యలు చేపట్టారు.

# హరీష్ రావుది చిట్ చాట్ కాదు.. సోది చాట్.. విప్ శ్రీనివాస్ స్ట్రాంగ్ కౌంటర్

**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం రేవంత్ రెడ్డిది చిట్ చాట్ కాదని.. చీప్ చాట్ అని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు. హరీష్ రావుది చిట్ చాట్ కాదని.. సోది చాట్ అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో చీప్ పాలిటిక్స్‌కు హరీష్ రావు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ అక్రమ కట్టడాలు కూల్చేస్తే బీఆర్ఎస్ నేతలకు వచ్చిన నష్టమేంటని ప్రశ్నించారు. చెరువును అక్రమంగా ఆక్రమించి హీరో నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేతను హరీష్ రావు స్వాగతిస్తున్నారా లేదా అనేది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా నిబంధల ప్రకారమే నడుస్తోందని అన్నారు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.

కాగా, గత కొన్ని రోజులుగా స్టేట్ పాలిటిక్స్‌లో హైడ్రా హాట్ టాపిక్‌గా మారింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, నాలాలు, కుంటలు అక్రమణలకు గురి కాకుండా.. ఇప్పటి వరకు కబ్జాకు గురిన వాటిని రక్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా హైడ్రా దూకుడుగా పని చేస్తోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలను ఎక్కడికక్కడ నేల మట్టం చేస్తోంది. సామ్యానులు, సెలబ్రెటీలు అనే తేడా లేకుండా కట్టడాలు ఇల్లీగల్ అనే తెలితే చాలు ఘటన స్థలంలో వాలిపో యి.. అక్రమ కట్టడాలను కూల్చి పడేస్తున్నారు హైడ్రా అధికారులు, సిబ్బంది. దీంతో హైడ్రా అధికార, ప్రతిపక్షాల మధ్య డైలాగ్ వార్‌కు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది.

# ఓటుకు నోటు కేసు... జగదీశ్ రెడ్డి పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

- కేసు ట్రయల్‌పై అనుమానాలు వ్యక్తం చేసిన జగదీశ్ రెడ్డి
- అపోహలతో విచారణను బదిలీ చేయలేమన్న సుప్రీంకోర్టు
- అనుమానాల నివృత్తికి స్వతంత్ర ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:**ఓటుకు నోటు కేసుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ కేసు ట్రయల్‌ను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అయితే విచారణకు స్పెషల్ ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు తెలిపింది.

ఓటుకు నోటు కేసును విచారించే ఏసీబీ (హోంశాఖ) ముఖ్యమంత్రి పరిధిలో ఉందని పిటిషనర్ (జగదీశ్ రెడ్డి) కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. కేసు ట్రయల్‌పై అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రభుత్వ కౌంటర్ అఫిడవిట్‌లో వైఖరి మారిందని జగదీశ్ రెడ్డి న్యాయవాది కోర్టుకు తెలిపారు.

ఈ కేసులో ఎలాంటి విచారణ జరగడం లేదని పేర్కొన్నారు. కేసులో నిందితులుగా సీఎం, హోంమంత్రి ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలోనూ సీఎం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని, పోలీసుల సంగతి తేలుస్తామని వ్యాఖ్యలు చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

అపోహలతో విచారణను బదిలీ చేస్తే న్యాయవ్యవస్థపై నమ్మకం లేనట్లే అవుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. పిటిషన్‌ను డిస్మిస్ చేస్తామని... తమకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని ధర్మాసనం పేర్కొంది. స్వతంత్ర ప్రాసిక్యూటర్‌ను నియమిస్తామని, అందరి అనుమానాలను నివృత్తి చేసేందుకు ఈ ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు వెల్లడించింది.

# నేరాలను కట్టడి చేయాలంటే తప్పు జరిగిన వెంటనే శిక్ష పడాలి : సీతక్క




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం హైడ్రాపై ఎలా చర్చ జరుగుతుందో.. మహిళల భద్రతపై అంతలా చర్చ జరగాలన్నారు మంత్రి సీతక్క. నేరాలను కట్టడి చేయాలంటే తప్పు జరిగిన వెంటనే శిక్ష పడాలన్నారు. నేరాలు జరగకుండా ఆలోచనలు సక్రమంగా ఉండాలంటే తరగతి గదుల నుంచే విద్యార్థులకు సరైన అవగాహన కల్పించాలన్నారు సీతక్క.

మాదక ద్రవ్యాల ప్రభావం హత్యలకు కారణం అవుతోందన్నారు సీతక్క. పని ప్రదేశాల్లో మహిళలు క్షేమంగా ఉండాలని చెప్పారు. కోల్ కతా మహిళా డాక్టర్ ఘటన యావత్ దేశాన్ని కుదిపేసిందన్నారు. ఎక్కడైనా ఎవరిపైనా ఏ ఘటన జరిగినా ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలన్నారు. విమెన్ సేఫ్టీ వింగ్ తో కొన్ని సమావేశాలు ఏర్పాటు చేసి నేరాల కంట్రోల్ కు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాఠ్య పుస్తకాల్లో చట్టాల గురించి తెలియజేసేలా కృషి చేస్తామన్నారు సీతక్క.

## కుటుంబ సభ్యుల ఇల్లు కూడా రేవంత్ రెడ్డి కూల్చేయమన్నారు: వి.హెచ్.

- రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఇంటికి హైడ్రా నోటీసులపై స్పందించిన వి.హెచ్.
- హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి భేష్షైన వ్యవస్థను తీసుకువచ్చారని కితాబు
- రాహుల్ గాంధీపై కంగన చేసిన వ్యాఖ్యల మీద వి.హెచ్. ఆగ్రహం
- అంబర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**హైదరాబాద్ పెన్ పవర్:** తన కుటుంబ సభ్యుడి ఇల్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంటే... దానినీ కూల్చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించడం శుభపరిణామమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. దుర్గం చెరువును ఆనుకొని ఉన్న అమర్ సొసైటీలో సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డికి ఇల్లు ఉంది. ఈ ఇంటికి కూడా హైడ్రా నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గురువారం ఆయన హైడ్రా కూల్చివేతలపై స్పందించారు. హైదరాబాద్‌లో చెరువులు, ఇతర వనరుల పరిరక్షణ ధ్యేయంగా హైడ్రా తీసుకువచ్చారని, సీఎం రేవంత్ రెడ్డి భేష్షైన వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా చక్కగా పని చేస్తున్నారని కితాబునిచ్చారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో నివాసం ఉంటున్న పేదల ఇళ్లను కూల్చివేయాల్సి వస్తే మాత్రం వారికి ప్రత్యామ్నాయం చూపించాలన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించాలని సూచించారు.

**కంగనా రనౌత్‌పై ఆగ్రహం**

లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీ, నటి కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అంతేకాదు, కంగనపై అంబర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పాప్యులారిటీ కోసం కంగన ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏదైనా ఉంటే ఆమె పార్లమెంట్‌లో మాట్లాడాలని సూచించారు. రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యలకు గాను ఆయనకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ చెత్తగా మాట్లాడుతారని, డ్రగ్స్ తీసుకుంటారని కంగన ఆరోపించారు. ఆయన పద్ధతి లేని వ్యక్తి అని, కుర్చీ కోసం పాకులాడే వ్యక్తి అని, ప్రతిసారి తన దారిని మార్చుకుంటారని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై వి. హెచ్. ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దుర్గం చెరువులో ఇండ్లు: సత్యం రామలింగరాజు కొడుక్కి.. దుబ్బాక ఎమ్మెల్యేకు నోటీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ మాదాపూర్ దుర్గం చెరువు ఏరియాలో నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు ఫోకస్ పెట్టడం హాట్ టాపిక్ గా మారింది. FTL జోన్ లోనే నిర్మాణాలున్నట్లు గుర్తించి నోటీసులిచ్చారు. నెక్లార్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ కో ఆపరేటివ్ సొసైటీ, కావూరి హిల్స్ లోని పలు ఇళ్లకు నోటీసులు వెళ్లాయి. మొత్తం 204 మందికి రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు. 30 రోజుల్లోపు నిర్మాణాలు తొలగించకపోతే తామే చర్యలు తీసుకుంటామని నోటీసులు వివరించారు శేరిలింగపల్లి తహసిల్దార్. అటు చెరువును ఆనుకొని ఖరీదైన బిల్డింగ్స్ తోపాటు చెరువు చుట్టూ %ఎఫ్టీ% ల నివాసాలను గుర్తించారు. దుర్గం చెరువు చుట్టూ రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖుల ఇండ్లున్నాయి. అటు %ఖీూ% జోన్ లోనే సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి నివాసం ఉన్నట్లు గుర్తించారు రెవెన్యూ అధికారులు. దీంతో తిరుపతిరెడ్డికి సైతం నోటీసులు జారీ చేశారు. నోటీసులు ఇచ్చిన వారిలో ఐదుగురు రిటైర్డ్ IAS అధికారులు, సత్యం రామలింగరాజు కొడుకు, దుబ్బాక BRS MLA కొత్త ప్రభాకర్ రెడ్డితో పాటు మరికొందరు వీఐపీలు ఉన్నట్లు తెలుస్తోంది. 1996 లో ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని చెప్తున్నారు స్థానికులు. ఏండ్ల తరబడి ఉంటున్నాం... ఉన్నపళంగా ఖాళీ చేయమంటే ఎలా అంటున్నారు. మరో వైపు తనకు రెవెన్యూ శాఖ నోటీసులివ్వడంపై సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి స్పందించారు. 2015లో అమర్ సొసైటీలో నివాసాన్ని కొనుగోలు చేశానని చెప్పారు. అప్పట్లో ఈ భూమి %ఖీూ% ఉన్నట్లు తనకు తెలియదన్నారు. ఇప్పుడు %ఖీూ%లో ఉన్న భూములపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. తన నివాసం విషయంలో సర్కార్ ఏ నిర్ణయం తీసుకున్నా అభ్యంతరం లేదన్నారు తిరుపతి రెడ్డి.

## O పాజిటివ్ కి బదులుగా AB పాజిటివ్ రక్తం ఎక్కించిన డాక్టర్లు... మహిళ పరిస్థితి విషమం...




**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో దారుణం జరిగింది. అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లిన మహిళకు %వా% ఓజిటివ్ రక్తానికి బదులుగా %ూదీ% పాజిటివ్ రక్తాన్ని ఎక్కించటంతో మహిళ పరిస్థితి విషమంగా మారింది. ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ ఆసుపత్రిలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తీ వివరాలు ఇలా ఉన్నాయి... రంగారెడ్డి జిల్లా నోముల గ్రామానికి చెందిన మేఘన అనే 23ఏళ్ళ వివాహిత గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ హాస్పిటల్ లో తీసుకుంటోంది. మేఘనకు వైద్యపరీక్షలు చేసిన లిమ్స్ ఆసుపత్రి డాక్టర్లు ఆమెకు %ూదీ% పాజిటివ్ రక్తం ఎక్కించారు.

రక్తం ఎక్కించినప్పటికీ మేఘన ఆరోగ్యం మెరుగవ్వకపోగా ఇంకా క్షీణించింది. దీంతో బాధితురాలు ఉస్మానియా హాస్పిటల్ కి వెళ్ళింది. అక్కడి డాక్టర్లు ఆమెకు వైద్య పరీక్షలు చేయగా అసలు విషయం బయటపడింది. మేఘనకు %వా% పాజిటివ్ కి బదులుగా %ూదీ% పాజిటివ్ రక్తం ఎక్కించారని, అందువల్ల ఆమెకు బ్లడ్ ఇన్ఫెక్షన్ అయ్యిందని నిర్ధారించారు డాక్టర్లు. దీంతో షాక్ కి గురైన బాధితురాలి భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హైదరాబాద్ సిటీకి రెడ్ అలర్ట్ : అతి భారీ వర్షాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ సిటీకి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు రోజులు అంటే.. 2024 ఆగస్ట్ 30, 31 తేదీల్లో భారీ వర్షాలు పడనున్నాయని హెచ్చరించింది. సెప్టెంబర్ 2వ తేదీ వరకు వర్షాలు కొనసాగుతుతాయని.. అయితే శుక్ర, శనివారాలు మాత్రం అతి భారీ వర్షాలు పడే సూచనలు స్పష్టంగా ఉన్నాయని అలర్ట్ ఇచ్చింది. తెలంగాణ వ్యాప్తంగా పలుచోట్ల శుక్ర, శనివారాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది వాతావరణ శాఖ.

ఆదివారం నాటికి తెలంగాణలోని పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈరోజు ( ఆగస్టు 29, 2024 ) కూడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ఆ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. అతి భారీ వర్షాలు శుక్రవారంతో మొదలై సెప్టెంబర్ 2 వరకు కొనసాగవచ్చుని తెలిపింది. హైదరాబాద్‌లో సాధారణ వర్షపాతం 450 మిల్లీమీటర్లకు కాగా, ఇప్పటికే 511.5 మిల్లీమీటర్లు నమోదైందని, ఇది 14 శాతం అధికంగా నమోదైనట్లు తెలిపింది.

## పాలిటిక్స్ కాదు.. ఫ్యూచర్ కోసమే హైడ్రా: ఎంపీ అనిల్ యాదవ్



హైదరాబాద్ పెన్ పవర్:నగరంలోని నీటి వనరులను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్న హైడ్రాకు తన ఎంపీ కోటా నిధుల నుంచి రూ. 25 లక్షలు అందజేశారు రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంచి అధికారిగా పేరున్న రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్‌గా నియమించారని అన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ నగరంలోని చెరువుల కబ్జాను కాపాడలేక పోయారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి భవిష్యత్ గురించి ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. హైడ్రా రాజకీయాల కోసం కాదని అభివృద్ధి కోసమని అన్నారు. దేశంలోని అనేక నగరాల్లో నీటి కొరత ఏర్పడుతోందని, అలాంటి ఇబ్బంది రావద్దనే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. హైడ్రాను జిల్లాల్లోనూ అమలు చేయాలని వినతులు వస్తున్నాయని అన్నారు. జిల్లాలకు హైడ్రా విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు.

## తిరుమల భక్తులకు షాక్ : ఆధార్ కార్డు చూపిస్తేనే లడ్డూ ప్రసాదం



హైదరాబాద్ పెన్ పవర్: తిరుమల శ్రీవారి లడ్డూ జారీ విధానంలో టీటీడీ మార్పులు చేసింది. ఇకపై ఆధార్ ఉంటేనే లడ్డూలు జారీ చేసేలా దేవస్థానం నిర్ణయించింది. గురువారం నుంచి నూతన విధానం అమల్లోకి తెచ్చింది. ఒక భక్తుడికి ఒక లడ్డూ మాత్రమే ఇచ్చేలా రూల్స్ మార్చింది. శ్రీవారిని దర్శించుకున్న భక్తులకు దర్శన టికెట్‌పై ఒక్క లడ్డూను మాత్రమే ఇవ్వనున్నారు. టీటీడీ నిర్ణయంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు.టిటిడి అధికారుల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. ఇకనుంచి ఆధార్ కార్డు ఉంటేనే తిరుమల శ్రీవారి లడ్డులు ఇస్తామని టీటీడీ అధికారులు చెబుతున్నారు. స్వామిని దర్శనం చేసుకున్న భక్తులకు ఒక లడ్డూ ఉచితమని.. ఆధార్ కార్డు చూపిస్తే మరో లడ్డే ఇస్తామని చెబుతున్నారు. టీటీడీ తీసుకున్న నిర్ణయంపై అధికారులు మండిపడుతున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో లడ్డూల నిల్వ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని టీటీడీ అధికారులు అంటున్నారు. లడ్డూల నాణ్యత పేరుతో నెయ్యి టెండర్లను టీటీడీ మార్చింది. దీంతో ప్రొడక్షన్ తగ్గడంతో లడ్డూలకు ఆధార్ లింక్ చేసినట్లు సమాచారం అందుతోంది.

# ప్రకృతి విపత్తు... వేతనం తీసుకోవద్దని నిర్ణయించుకున్న హిమాచల్ సీఎం, మంత్రులు

- భాగం కానున్న చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీలు, ఉన్నతాధికారులు
- రెండు నెలలు వేతనాలు తీసుకోవద్దని నిర్ణయించినట్లు సీఎం ప్రకటన
- అధికార, విపక్ష ఎమ్మెల్యేలు కూడా ఆ దిశగా నిర్ణయం తీసుకోవాలని సూచన



హైదరాబాద్ పెన్ పవర్: భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి విపత్తులతో హిమాచల్ ప్రదేశ్ అల్లకల్లోలంగా మారింది. ప్రకృతి విపత్తుతో అతలాకుతలమైన రాష్ట్రానికి అండగా నిలిచేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు నెలలు వేతనాలు తీసుకోవద్దని కేబినెట్ నిర్ణయించింది. చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీలు, ఇతర ఉన్నతాధికారులు కూడా వేతనాలకు దూరంగా ఉండనున్నారు.ఈ మేరకు హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సఖు అసెంబ్లీలో ప్రకటన చేశారు. అధికార, విపక్ష ఎమ్మెల్యేలు కూడా ఈ దిశగా నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీగా వర్షాలు కురిశాయి. వరదల వల్ల పదుల సంఖ్యలో ప్రజలు మృతి చెందారు. మరికొంత మంది ఆచూకీ గల్లంతైంది. జూన్ 27 నుంచి ఆగస్టు 9 మధ్యలో 100 మంది మృతి చెందారు. బ్రిడ్జిలు, రోడ్లు దెబ్బతిన్నాయి.దీంతో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం భారీ ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. విపత్తు అనంతరం పునర్నిర్మాణం కింద రూ. 9 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడించారు.

## కంగనా రనౌత్‌పై పంజాబ్ మాజీ ఎంపీ తీవ్ర వ్యాఖ్యలు... మహిళా కమిషన్ ఆగ్రహం

- రైతుల నిరసన వెనుక విదేశీ కుట్ర ఉందన్న కంగనా రనౌత్
- కంగనపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పంజాబ్ మాజీ ఎంపీ
- మహిళను అవమానించినందుకు చర్యలు తీసుకుంటామన్న మహిళా కమిషన్



హైదరాబాద్ పెన్ పవర్: బీజేపీ ఎంపీ, ప్రముఖ సినీ నటి కంగనా రనౌత్‌పై మాజీ ఎంపీ, శిరోమణి అకాలీదళ్ నేత సిమ్రన్‌జిత్ సింగ్ మాన్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. గత ఏడాది రైతుల నిరసన వెనుక విదేశీ కుట్ర ఉందంటూ కంగన వ్యాఖ్యానించారు. ఆమె వ్యాఖ్యల మీద పార్టీ అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి మాటలు పునరావృతం కావొద్దని హెచ్చరించింది. ఈ క్రమంలో ఆమెపై పంజాబ్ ఎంపీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అత్యాచారం ఎలా జరుగుతుందో మీరు ఆమెను (కంగన) అడగాలని, అప్పుడు ప్రజలకూ వివరించవచ్చునని, అత్యాచార విషయాల్లో ఆమెకు చాలా అనుభవం ఉందని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలను పంజాబ్ మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణించింది. మహిళను అవమానించారని, ఇందుకు తగు చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మాజీ ఎంపీ వ్యాఖ్యలపై కంగన బృందం స్పందిస్తూ... అత్యాచారాలను చిన్న చూపు చూడటం సర్వ సాధారణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసింది.

## ఆన్ లైన్ పాస్ పోర్ట్ పోర్టల్ మూసివేత.. అపాయింట్ మెంట్స్ అన్నీ మారాయి..



ఆన్లైన్ పాస్ పోర్ట్ పోర్టల్ మూతపడింది. పాస్ పోర్ట్ కోసం అప్లై చేసుకునే ఆన్లైన్ పోర్టల్ ఇవాళ ( ఆగస్టు 29, 2024 ) రాత్రి 8గంటల నుండి 5 రోజుల పాటు మూసివేయనున్నట్లు తెలిపింది ప్రభుత్వం. ఈ ఐదు రోజుల వ్యవధిలో ( సెప్టెంబర్ 2 వరకు ) కొత్త అపాయింట్మెంట్స్ స్వీకరించబడవని తెలిపింది. ముందుగా బుక్ చేసుకున్న అపాయింట్మెంట్స్ రీషెడ్యూల్ చేయబడతాయని, మెయింటెనెన్స్ లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది ప్రభుత్వం. ఈ క్రమంలో పోర్టల్ నకిలీ వెబ్సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది ప్రభుత్వం. చాలా నకిలీ వెబ్సైట్లు, మొబైల్ అప్లికేషన్లు దరఖాస్తుదారుల నుండి డేటాను సేకరిస్తున్నాయని, ఆన్లైన్ దరఖాస్తు ఫారమ్ నింపడానికి, పాస్‌పోర్ట్ మరియు సంబంధిత సేవల కోసం అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేయడానికి అదనపు భారీ ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపింది.

నకిలీ వెబ్సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాస్ పోర్ట్ అప్లై చేయటం కోసం ఎక్కడా పేమెంట్స్ చేయద్దని సూచించింది. దరఖాస్తు కోసం భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారిక వెబ్సైట్ www.passportindia.gov.in ద్వారా మాత్రమే అప్లై చేసుకోవాలని తెలిపింది.